తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం
21 జూలై 2025 | పేజీలు : 08

Follow :







**హయత్ నగర్, జులై 20 (జనం సాక్షి)**
మనసురాబాద్ డివిజన్‌లోని మన్సూరాబాద్, డబల్ బెడ్ రూమ్, జడ్జెస్ కాలని, ఎల్బీనగర్ మెయిన్ రోడ్, పెద్ద చెరువు మన్సూరాబాద్, శివ గంగ కాలనీ పలు కాలనీ లలో బోనాల పండుగ సందర్బం గా అమ్మవారి ఆలయాల వద్దకు ముఖ్యఅతిగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాజరై, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్

## అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

### శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాల

# వాడ వాడనా..
# బోనాల జాతర

**మొయినాబాద్**
**జనం సాక్షి జూన్ 20:**
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం హిమాయత్ నగర్,అమ్డాపూర్, నక్కలపల్లి, తోల్కట్ట, కాశింబౌలి, నదీమ్నగర్, ముర్తుజాగూడ ఆయా గ్రామాల్లో బోనాల ఉత్సవాలను మహిళలు, చిన్నలు పెద్దలు కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. దీంతో గ్రామాల్లో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి.

## భగాయత్‌లో అభివృద్ధి పనులకు
# రూ.28 కోట్ల నిధులు

- సమస్యలను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్‌రెడ్డి
- హెచ్ఎండీఏ అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష



మెయిన్‌లోకి..

## తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు
# బోనాల పండుగ ప్రతీక



2

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే
# శ్రీగణేష్‌పై దాడి యత్నం

### 50 మంది దుండగుల దాడి



**హైదరాబాద్, జూలై 20:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌పై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడికి యత్నించారు. తార్నాకలోని ఆర్టీసీ హాస్పిటల్ సమీపంలో బోనాల జాతరలో పాల్గొనేందు కు వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 50 మంది దుండగులు ఎమ్మెల్యే వాహనంపై ఒక్కసారిగా దూసుకొచ్చి దాడి చేయడానికి ప్రయత్నించారు.

ఈ ఘటనలో దుండగులు ఎమ్మెల్యే గన్‌మెన్‌ల చేతిలోని ఆయుధాలను లాక్కునేందుకు కూడా యత్నించారు. అయితే, గన్‌మెన్‌లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎమ్మెల్యేను సురక్షితంగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేశారు.

పోలీసులు ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీహరి ఓయూ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎమ్మెల్యేను పరామర్శించారు. దాడి వెనుక గల కారణాలు ఇంకా స్పష్టం కాకపోగా, పోలీసులు సీసీ కెమెరాల ద్వారా దుండగుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

ఈ ఘటన రాష్ట్రంలో శాంతిభద్రతలపై ప్రశ్నలు లేవనెత్తి ంది. అధికార పార్టీ ఎమ్మెల్యేలకే రక్షణ కరువైన పరిస్థితులపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- బోనాలు జాతర ఉత్సవాల సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు
- ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బయ్యని శ్రీనివాస్ రెడ్డి



2

## ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి వెండి కిరీటం సమర్పణ
- డబ్బు వాయిదాలతో ఘనంగా బోనాల ఊరేగింపు
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్యవిఠల్ నాయక్

మిగతా 2లో





శంకర్ పల్లి : మండలంలోని మహాలింగాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల బయాన్నగూడ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు.



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయినగర్ కాలనీలో బోనం ఎత్తిన చిన్నారి





మచ్చ బొల్లారం లోని ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్తమ సేవ రత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. అల్వాల్

బషీరాబాద్ మండల కేంద్రంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న బషీరాబాద్ మాజీ సర్పంచ్ పూడూరు ప్రియాంక శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.



హయత్ నగర్ : మండల పరిధిలోని సాహెబ్‌నగర్ కలాన్ జక్కిడి రాంరెడ్డి కాలనీలో మహిళలు బోనాలను అలంకరించుకొని ఎంతో ఉత్సాహంగా అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు జక్కిడి సంజీవరెడ్డి కాలనీ అధ్యక్షుడు పసుపులేటి నాగేందర్, కార్యదర్శి సిహెచ్ రాజేష్, కోశాధికారి బి ప్రశాంత్ రెడ్డి, ఉప అధ్యక్షులు తిరుమల సంధ్య, మహిళా కన్వీనర్ బి సంతోష, శ్రీకాంత్ గౌడ్, తిరుమలేష్, సిద్ధార్థ్, లక్ష్మణ్, దివ్య అగర్వాల్, వెంకటేష్, కవిత, సుధాకర్ రెడ్డి, మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



హయత్ నగర్ : డివిజన్‌లోని పద్మావతి కాలని, రాఘవేంద్ర కాలనని, బీడీల్ కాలనని, ద్వారకమై నగర్, వస్పరి నగర్ పలు కాలనీలలో బోనాల పండుగ సందర్భంగా కాలని వాసులు ఆయా కాలనీలో గల అమ్మవారి ఆలయాల వద్ద బోనాలు, పోతారాజుల విన్యాసాలు, తొట్టెల ఊరేగింపు లతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవా లకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సతీమణి జమున లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్ గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగానీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, ఎర్ర శ్రీకాంత్, ఆకుల అరుణ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, వివిధ కాలనీ వాసులు, పాల్గొన్నారు.



ఉప్పల్ : ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్‌లోని పోచమ్మ ,నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి



## మోత్కూర్ గ్రామంలో కట్ట మైసమ్మ బోనాలు

**దోమ :** మోత్కూర్ గ్రామంలో కట్ట మైసమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆలయంలో అమ్మ వారికి పూజలు చేసి గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాల తో కలిసి మెలసి ఉండాలని అమ్మ వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరుకున్న దేవాలయ కమిటీ ఛైర్మన్ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శ్రీకాంత్ రావు, రామకృష్ణ ధనేశ్వర్,మహిపాల్ రెడ్డి,ఆనంద్, గోపాల్, రాఘవేందర్, రవి కుమార్, చంద్రకాంత్,రాఘవేందర్ రెడ్డి, ఇస్వయ్య, కిరణ్, శ్రీనివాస్, చెన్నయ్య, చంద్రకాంత్, సత్యనారాయణ, రమణాజీ, కృష్ణ, శ్రీనివాస్, సాయి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**మల్కాజిగిరి, జూలై 20 (జనంసాక్షి) :** మల్కాజిగిరిలో బోనాల పండుగను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిలబడి బోనాలు సమర్పించేందుకు ఆలయాలను తరలివచ్చారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం వద్ద భక్తుల రద్దీ భారీగా కనిపించింది. అలాగే సఫిల్ గూడా కట్ట మైసమ్మ దేవాలయం, మూడు గుళ్ళ దేవాలయాల లోనూ భక్తులు పోటెత్తారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాల పరిసరాలు భక్తి పాటలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు కార్పొరేటర్ సునీత రాము యాదవ్, టీఆర్ఎస్ నాయకులు జగదీష్ గౌడ్ తదితరులు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

**తాండూరు జూలై 20(జనంసాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆషాడ మాసం బోనాలు జాతర ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని అమ్మవార్ల ఆలయాలను ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిపించి పాడి పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు బోనాలు జాతర ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలు

**తాండూరు జూలై 20 (జనంసాక్షి)** పట్టణంలోని ఆదర్శనగర్ పాతకుంట శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్యవిఠల్ నాయక్ సతీమణి వర్త్య కిష్టమ్మ దంపతులు కలిసి అమ్మవారికి కిలోనర వెండి కిరీటాన్ని సమర్పించారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మకు కుటుంబ సభ్యులతో కలిసి విఠల్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి కోరినకోరికలు తీర్చే మహిమగళ దేవత అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు తాండూరు ప్రజలపై నిరంతరం ఉండాలని కోరుకున్నట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సుధాకర్, పాపయ్య, నర్సింలు నాగప్ప, మెకానిక్ సుధాకర్, క్యాషియర్ రాములు, అంజిలప్ప ఆలయ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

**మర్పల్లి జూలై 20 (జనంసాక్షి)** మర్పల్లి మండల కేంద్రంతో పాటు పట్లూర్, పంచలింగల్ తదితర గ్రామాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మోక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పండగలు విలువలను తెలియజేయడానికి బోనాలు ఉత్సవాలు నిర్వహించారు. రోజురోజుకు కనుమరుగవుతున్న మన సంస్కృతి సంప్రదాయాలను సజీవంగా నిలవడానికి భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉంది పెద్దలు అన్నారు.

## బోనాల ఉత్సవాళ్ళో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ జులై 20 (జనం సాక్షి) :** దోమ మండలం దాదాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాళ్ళో గ్రామస్తుల ఆహ్వానము మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. సకాలంలో వర్షాలు పడి గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బీ ఆరెస్ పార్టీ నాయకులు సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపిటీసీ నర్సింలు, నావాజ్ రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు హన్మంత్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురుచరణ్, దస్తయ్య,మొగులయ్య, చెన్నయ్య,పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ నాయకులు కుర్వ వెంకటయ్య ఇంటికి వెళ్లి ఆరోగ్యపరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గుండాల గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం సూర్య ప్రకాష్‌రెడ్డి మాతృమూర్తి మృతిచెందడంతో వెళ్లి వారి కుటుంబంను పరామర్శించారు.

## అన్ని ధానాలలో కెల్లా అన్నదానం మిన్న

### మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి



**శామీర్ పేట ( జనం సాక్షి) :** అన్ని దానలకంటే అన్నదానం గొప్పది అని మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి అన్నారు . మూడు చింతలపల్లి మండలానికి చెందిన మాజీ సర్పంచ్ జాం రవి జన్మదినం సందర్భంగా జగం గూడ గ్రామ పరిధిలో ది హెూమ్ ఫర్ డిజేబుల్ అనాధ ఆశ్రమంలో ఆదివారం కేక్ కట్ చేసి విక లాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డబ్బులు వృధా చేయకుండా ఇలాంటి పేద, అనాధ ఆశ్రమం లో అన్నదానం చేస్తే పుణ్యఫలం ఉంటుందని అన్నారు. అలాగే ఉమ్మడి శామీర్ పేట నూతన ప్రెస్ క్లబ్ కు జన్మదిన సందర్భంగా తనకు తోచినంత సహాయంగా కూల్ వాటర్ డిస్పెన్సర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నాగరాజు, మాజీ వార్డు మెంబర్ ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, తుమ్ వేణుగోపాల్, యాదగిరి, వివిధ పార్టీ నాయకులు మురళి గౌడ్, శ్రావణ్ కుమార్ గుప్తా, నెల్లుట్ల యాదగిరి, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**రాజేంద్రనగర్,జూలై 20 (జనం సాక్షి) :** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ లోని శ్రీ ఈదమ్మ తల్లి శ్రీ భూ లక్ష్మమ్మ తల్లి శ్రీ మాత మాత పోచమ్మ తల్లి దేవాలయాల వద్ద ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. వేకువజాము నుంచే అమ్మ వార్ల దేవాలయలకు బారులు తీరారు. అమ్మవారి ఆశీర్వచనం కోసం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, గోపాల్ వై. రామకృష్ణ, కె. శ్రీధర్, కె.



నాగేష్, కె.మురళీకృష్ణ, మధుసూదన్ యాదవ్, ఈ వేణుగోపాల్, గణేష్ నారాయణ ముదిరాజ్ పాల్గొన్నారు.



# హైదర్ షాకోట్‌లో ఘనంగా బోనాలు

**రాజేంద్రనగర్,జూలై20(జనం సాక్షి) :** ఆషాడ మాసం బోనాల సందర్భంగా గండిపేట మండలం బిజెఎంసి పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే అమ్మ వార్ల దేవాలయలకు బారులు తీరారు. బిజెఎంసి మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో గ్రామంలోని అన్ని దేవాలయాలు వద్ద పెద్ద ఎత్తున గ్రామంలోని పెద్దల తో కలిసి అమ్మవార్లకు ఘనంగా బోనాలు, నైవేద్యం సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు పోతురాజుల విన్యాసాల మధ్య అమ్మవారికి ఘనంగా గ్రామంలో తొట్టెల ఊరేగింపు తో దేవాలయం వద్ద తొట్టెల సమర్పించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం: బిఎన్ఆర్ ట్రస్ట్


**యాచారం, జూలై 20 (జనం సాక్షి) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాల్ రాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పిల్లల విద్య కోసం పూర్తి స్థాయిలో సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొంగళ్ళ జోగిరెడ్డి , కంబాలపల్లి మల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో మేకలు మృత్యువాత

**కేశంపేట్ , జూలై 20 ( జనం సాక్షి ) :** వీధి కుక్కల దాడిలో మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో రైతు కురువ మల్లేష్ వ్యవసాయ పొలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. రోజువారీగా రైతు మల్లేష్ తన పొలంలోని కొట్టంలో మేకలను కట్టేసి ఇంటికి వెళ్ళిపోయాడు. ఆదివారం ఉదయం కొట్టం వద్దకు వెళ్లి చూడగా నాలుగు మేకలు మృతి చెంది ఉండడంతో చుట్టుపక్కల గమనించి వీధి కుక్కలు మేకలను చంపి వేశాయని రైతు గుర్తించాడు. దాడిలో 50 వేల రూపాయల నష్టం వాటిల్లినట్టు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ల

# ఉప్పల్ బీరప్పగడ్డలో ఉరివేసుకొని మృతి

**ఉప్పల్ జూలై 20 (జనం సాక్షి):** ఉప్పల్ పి ఏస్ పరిధిలోని బీరప్పగడ్డ ఎస్సీ కమ్యూనిటీ హాల్లోని గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని అనుమానాస్పద మృతి చెందాడు. గమనించిన స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసునమోదు చేసుకొని అనుమానాస్పద మృతి కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రభుత్వ భూములను గుర్తించి రక్షణ కల్పిస్తాం

- ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కానివ్వం
- తలకొండపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ సంతోష్

**తలకొండపల్లి జూలై 20(జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తలకొండపల్లి ఇంచార్జ్ తాహసిల్దార్ సంతోష్ పేర్కొన్నారు.మండల పరిధిలోని ఖానాపూర్ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 252,253,256,లో 63.19 గుంటల భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించి దిమ్మెలను నిర్మించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వానికి చెందిన భూమిలో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడానికి అవకాశం లేదని,నిబంధనలు కాదని ఎవరైనా ఆక్రమించడం లేదా స్వాధీనం చేసుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇట్టి భూమిని ప్రభుత్వ,ప్రజల సంక్షేమం దృష్ట్యా ఉపయోగించబడుతుందని తెలిపారు.మండలంలో విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి రక్షణ కల్పించే విధంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యం లో తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.




# మర్పల్లి ఎస్సైగా రవూఫ్ బాధ్యతలు స్వీకరణ

**మర్పల్లి జూన్ 20 (జనంసాక్షి)** మర్పల్లి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా రవూఫ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ గఫార్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా బొంరాస్ పేట్ ఎస్సైగా పనిచేస్తున్న రవూఫ్ మర్పల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతుల పరిరక్షణ కృషి చేస్తామని అన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి 137 వ జ్ఞానమాల

**హయత్ నగర్, జులై 20 (జనం సాక్షి) :** హయత్ నగర్‌లోని ఓల్డ్ హైవే పక్కన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం “జ్ఞానమాల” 137 వ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోస యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటెపాక ముత్యాలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్న జెనిగె విష్ణు కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బస్తి కమిటీ సభ్యులు జయ ఈశ్వర్, గంగని కిషన్, నల్ల బిక్షపతి, గంగని రాము, జెనిగె రమేష్, బోడ కుమార్, జెనిగె గిరి, పాండు నాయక్, చెరుకూరి చేతన్, జెనిగె ఆర్య వర్ధన్ పాల్గొన్నారు.



# హలో పింఛన్ దారులు-చలో ఆమనగల్

- పింఛన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపాలని పిలుపు
- పింఛన్ దారుల సన్నహాక సమావేశానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక
- ఎమ్మార్పీఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదగ



**తలకొండపల్లి జూలై 20(జనంసాక్షి):** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు, డయాలసిస్ కండరాల క్షీణత కలిగిన వారితోపాటు మొత్తం చేయూత పింఛన్ దారులకు పింఛన్లను పెంచి మంజూరు చేయాలని,స్థానిక సంస్థలలో వికలాంగులకు, రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 21న రంగారెడ్డి జిల్లా సన్నాహక సభను ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మార్పీఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు, 4000 నుండి 6000 కు,వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలు,మరియు పింఛన్దారులకు, అందరికీ 2000 నుండి 4000 లకు పెంచుతామని మాటిచ్చి ఇప్పటికీ 19 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీని నెరవేర్చకుండా,కొత్త పెన్షన్లను మంజూరు చేయకుండా నెలకు 1000 కోట్ల చొప్పున 18 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించడం దుర్మార్గమన్నారు.కేవలం పింఛన్ మీదనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగులను,ఆసరా పెన్షన్ దారులను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులందరిని కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా భావించి అన్యాయం చేస్తుందని విమర్శించారు.ఆగస్టు 13 వరకు పింఛన్లను ప్రభుత్వం పెంచకపోతే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వంపై తాడో పేడో తేల్చుకుంటామని అన్నారు.ఆమనగల్ పట్టణంలో సోమవారం నిర్వహించే పింఛన్ దారుల సమావేశానికి వికలాంగులు పింఛన్ పొందుతున్న ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మహేష్ మాదిగ,వంశీ మాదిగ,సందీప్ మాదిగ,మహేష్ మాదిగ, బన్నీ మాదిగ, కుమార్ మాదిగ,శివ మాదిగ, తదితరులు ఉన్నారు.

# ఘనంగా 103 వ సబ్జి మండి వార్షిక బోనాల ఉత్సవాలు

**రాజేంద్రనగర్, (జనం సాక్షి) :** కార్వాన్ నియోజకవర్గంలోని అతి ప్రాచీన మందిరాలైన నల్ల పోచమ్మ , మాత మహంకాళి దేవి అమ్మవార్లకు భక్తి భావంతో బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడి 14 బస్తీల వాసులు ఒక కమిటీగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఆషాడ మాసం చివరి ఆదివారం అమ్మవారికి సామూహిక బోనాలు సమర్పించడం ఒక ఆనవాయితీగా పాటిస్తున్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని సబ్జిమండిలోని నల్ల పోచమ్మ మహంకాళి దేవి మందిరం ఉమ్మడి ఆలయాల ఆధ్వర్యంలో 103 వ వార్షిక బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ తెలిపారు. సభ్యులు మహంకాళి ఆలయం నుండి మహిళలు సామూహికంగా బయలుదేరి నటరాజ్ నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాదికారి దేశబోయిన గోపాల్, కమిటీ సలహాదారులు కట్ట రాజయ్య పాల్గొని విజయవంతం చేశారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులే అధిక సంఖ్యలో పోటీలో నిలవాలి

- యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ రమేష్

**మోమిన్ పేట జూలై 20 (జనంసాక్షి) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులే ముందుకు వచ్చి వార్డు మెంబర్ స్థాయి నుండి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ వరకు అన్ని స్థానాల్లో పోటీల్లో యువకులే ముందుకు రావాలని యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ రమేష్ పేర్కొన్నారు ఆదివారం మోమిన్ పేట మండలంలోని రాళ్లగుడుపల్లి గ్రామంలో బోనాల పండుగలు పురస్కరించుకొని ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా యువత ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవి చిన్నదైనా పెద్దదైనా పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు గ్రామాల్లో మారుతున్న రిజర్వేషన్లను దృష్టిలో పెట్టుకొని ప్రతి వర్గంలోని యువకులే



ముందుకు రావాలని ఆయన సూచించారు యువతి యువకులు ముందుకు వచ్చినాడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బుధారపు బుచ్చిరెడ్డి పరమారెడ్డి వినయ్ కుమార్ రాళ్లగుడపల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆషాఢం బోనాలు



**జూలై 20 (జనంసాక్షి):** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించుకున్నారు. చేవెళ్ల పట్టణంలోని రెడ్డి కాలనీ, సీపీఐ కాలనీ హౌసింగ్ బోర్డు కాలనీ, బాలాజీ నగర్ మరియు అంబేద్కర్ నగర్‌లలో జరిగిన పోచమ్మ బోనాల పండుగలో చేవెళ్ల కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు



కురిసి పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. పట్టణంలోని వివిధ కాలనీలో పట్టణవాసులు శివసత్తుల, పోతురాజుల వేషధారణల అటల పాటలతో ఆలయాల వద్ద బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బెగరి రాములు, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిట డైరెక్టర్ జె లక్ష్మారెడ్డి, చేవెళ్ల భాజపా మున్సిపల్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, నాయకులు మల్లారి డా. వైభవ్ రెడ్డి. మల్గారి మల్లా రెడ్డి, బురాన్ వితలయ్య, మంగలి యాదగిరి, నత్తి కృష్ణారెడ్డి, మద్దెల మల్లేష్, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి పనులు ఓర్వలేకనే అనుచిత వ్యాఖ్యలు

**నిజాంపేట్ జూలై 20 (జనంసాక్షి) :** ప్రభుత్వం అనేక ప్రజా పథకాలతో ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే,మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఓర్వలేకనే చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలన్ హనుమంత రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృధి పనుల వల్ల ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు తొందర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్.ఎల్.సి శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావుని విమర్శించే స్థాయి లేదని, అయన మోచేతి నీళు తాగిన మీరు తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీ స్థాయి ఏంటని మరి ఎప్పుడు మీ వేల కోట్ల ఎల? సంపాదించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది శూన్యం . ఉద్యమం పేరిట మోసం చేసి సంపాదించుకున్నారణి పదేళ్లు అధికారాన్ని అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి



నెట్టి,వ్యక్తిగతంగా చెరువులు,కుంటలు,ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి కోట్ల రూపాయలు దండుకుని నేడు ధనబలంతో ఊగిపోతూ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సమాధానం కూడా అదే రీతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సమాధానం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా అవిజె జేమ్స్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, అధ్యక్షులు(132) బేకు శ్రీనివాస్, (130) సోమన్న శ్రీధర్ రెడ్డి, (131) ఎండి జాకీర్ , (127) పెరికె శివ, (129) సంతోష్ కుమార్ ముదిరాజ్, (125) ఎండి లాయక్ పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ ఫేజ్ 2 అధ్యక్షుడిగా చిన్నం గణేష్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా

**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేజ్ 2 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం గణేష్ విజయం సాధించాడు. అదివారం కాలనీ అసోసియేషన్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటి పడగా చిన్నం గణేష్‌కు 220 ఓట్లు రాగ సమీప ప్రత్యర్థి భగవంతంకు ఓట్లు 36 పోలాయ్యాయి,చెల్లని ఓట్లు పోలినట్లు తెలిపారు.ఈ మేరకు ఎన్నికల అధికారులు బైరుగొండ మల్లేష్, సీసాల సత్తయ్య,చల్లా నరసింహులు, రవి,సుధాకర్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం చిన్నం గణేష్ విజేతగా నిలిచినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి దోహద పడిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,



పోగుల నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు



**కూకట్ పల్లి, జూలై 20(జనంసాక్షి):** ఆర్.పీ. కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు రాజు సారథ్యంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపు విశేషంగా ఆకర్షించింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసి పాల్గొనగా, యువతులు, చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ఉత్సవానికి ప్రాంతీయ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళ వాద్యాలు, డప్పు నినాదాలతో ఊరేగింపు ప్రాంతమంతా ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. ఈసారి కూడా అందరి చురుకైన భాగస్వామ్యంతో ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల్లో తొట్టెలకు విచ్చేసినటువంటి కాలనీ పెద్దలను అందరికి మర్యాదపూర్వకంగా సన్మానించారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక చేయూత

- రూ. 30వేల ఆర్థిక సహాయం అందజేత



**పరిగి/కుల్కచర్ల,జూలై 20(జనంసాక్షి):** కుల్కచర్ల మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న బాల్యమిత్రుడు ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన జంగం యాదయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని 1994-95 విద్యా సంవత్సరంలో చదువుకున్న బాల్యమిత్రులు రూ. 30వేల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..ఆపత్కాలంలో అనారోగ్యంతో భయపడుతున్న కుటుంబాలకు చేయూతగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు టి.ఆనంద్ కుమార్, వెంకట్, టి విజయ్ కుమార్,బి బాలకృష్ణారావు, టి.ఆంజనేయులు, బి ఆంజనేయులు, కే కృష్ణాజి, వి బచ్చయ్య, భీమయ్య,అంజయ్య, సి నారాయణ, జలీల్, ఎం నర్సింలు, కృష్ణయ్య, మొగులయ్య,రామకృష్ణ, దామోదర్, కృష్ణారెడ్డి, వెంకటయ్య,నర్సింలు, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

# కందుకూరి బాలరాజ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన కొండాపురం శ్రీశైలం



**యాచారం, జూలై 20 (జనంసాక్షి) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాలరాజ్ అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బాలరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, నాయకులు గోపాల్ నాయక్, యంజాల యాదయ్య,ముచర్ల సతీష్, పంది వంశీ,నారోజు శ్రీనుచారి,రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.